# ప్రెస్ రిలీజ్.

తేది 07.10.2021

వయో వృద్ధులు నేటి తరానికి మార్గదర్శకులు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డిలోని సీనియర్ సిటిజన్ ఫోరం భవనంలో గురువారం అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయో వృద్ధులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. తల్లిదండ్రులను పిల్లలు తప్పనిసరిగా గౌరవించాలని కోరారు. యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణ కలుగుతుందని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతత కలుగుతుందని చెప్పారు. ఈ సందర్భంగా వయో వృద్ధులు కేకును కట్ చేశారు. వయోవృద్ధుల కు సన్మానం చేశారు. సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, వయోవృద్ధుల శాఖ సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు రాజేశ్వర్, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు విట్టల్ రావు, ప్రతినిధులు భద్రయ్య, రాజన్న, విశ్వనాథం, శారద, వెంకటి, ఉపేందర్ పాల్గొన్నారు.

Dpro..Kamareddy